# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 02 సెప్టెంబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 34

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది



# తక్షణ సాయం రూ.10 కోట్లు

- తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాలకు వెంటనే ఇస్తాం
- సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- వరద సహాయక చర్యల్లో వేగం పెంచండి
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి బృందం
- ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్
- ఎస్డీఆర్ఎఫ్ నిధులను ఖర్చు చేయకపోవడంపై ఆగ్రహం



హైదరాబాద్: భారీ వర్షాలు, వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద రూ.10 కోట్లు, సాధారణ నష్టం చోటుచేసుకున్న జిల్లాల కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ముమ్ముందు అకాల వర్షాలు, వరదలు తరచూ సంభవించే ప్రమాదముందని... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండటంతోపాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో భారీ వర్షాలు, వరదలతో చోటుచేసుకున్న నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, పరిహారాలను వెంటనే విడుదల చేయాలని సూచించారు.

**కేంద్రం నుంచి పరిహారం అందకపోవడంపై ఆరా**

రాష్ట్రంలో గతేడాది సంభవించిన వరదలతో కలిగిన నష్టాలకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై సీఎం ఆరా తీశారు. గతేడాదితోపాటు ప్రస్తుతం వివిధ శాఖల పరిధిలో వాటిల్లిన నష్టాలపై వేర్వేరు నివేదికలను 2 రోజుల్లోగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ రెండు నివేదికలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం ఈ నెల 4న ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులకు అందజేస్తుందని తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ నిధులను నిబంధనల ప్రకారం ఖర్చు చేయడంలో అధికారులు అలసత్వం చూపడంపై సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని శాఖలు ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని, సకాలంలో వినియోగ పత్రాల(యూసీ)ని సమర్పించాలని స్పష్టంచేశారు.

**నీటి వినియోగదారుల సంఘాలపై...**

వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండ్లు పడ్డాయని అధికారులు వెల్లడించా... "చిన్న నీటిపారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆర్‌ఆర్‌ఆర్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకుని వాటి పునరుద్ధరణ చేపట్టాలి. గతంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల

మిగతా 2లో



2లో..

## భారత్, రష్యాలది బలమైన స్నేహం

పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం

షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ



2లో..

## స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

9నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్‌గా పరిగణింపు

సుప్రీం ధర్మాసనం తీర్పు వెలువరింపు

## అలయ్ బలయ్‌కు ముర్మును ఆహ్వానించి దత్తన్న



న్యూఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్మును హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్రపతి భవన్‌లో కలిశారు. విజయదశమి సందర్భంగా అక్టోబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమం గురించి రాష్ట్రపతికి వివరించారు. ప్రేమ, ఆప్యాయత, సోదరభావం చాటే అలయ్ బలయ్ కార్యక్రమం చాలా మంచిదని, అనేక సంవత్సరాలుగా ప్రతి ఏటా కొనసాగడం సంతోషకరమైన విషయమని రాష్ట్రపతి ప్రశంసించారు.



2లో..

## మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు

మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ

కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



# హరీశ్, సంతోష్‌ల అవినీతి వల్లే కేసీఆర్‌కు మరక

**వారి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది సీఎం రేవంత్‌రెడ్డి**

**భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు**

**కేసీఆర్‌కు తెలంగాణ ధ్యాసే తప్ప..**

**తిండి, డబ్బు ధ్యాస ఉండదని వెల్లడి**

హైదరాబాద్: కేసీఆర్‌కు మరక అంటించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతోష్‌ల అవినీతే ప్రధాన కారణమని.. ఇందులో ముఖ్యపాత్ర హరీశ్‌రావుదేనని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్‌పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన కలుగుతోందన్నారు. అమెరికా పర్యటన ముగించుకొని సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న కవిత విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో అమెరికా పర్యటన అనంతరం.. కేసీఆర్ దేవుడని.. కానీ, ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని పరోక్ష విమర్శలు చేసిన కవిత.. ఇప్పుడు నేరుగా హరీశ్‌రావు, సంతోష్‌లపై విరుచుకుపడ్డారు. "కేసీఆర్‌కు మరక ఎలా అంటిందో గులాబీ శ్రేణులు ఆలోచించాలి? పక్కన ఉన్న వాళ్ల వల్లే ఆయనకు ఈ దుస్థితి వచ్చింది. అందువల్లే తెలంగాణ అంటే గిట్టని, పక్క రాష్ట్రం ఎజెండాను అమలుచేసే సీఎం రేవంత్‌రెడ్డి సైతం కేసీఆర్‌ను విమర్శించే పరిస్థితి వచ్చింది. అవినీతికి పాల్పడిన హరీశ్, సంతోష్‌లు దగ్గరుండి మరీ కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారు. ఇందులో మేఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది. అవినీతి ఆరోపణలు ఉండడం వల్లే హరీశ్‌రావును రెండోసారి మంత్రివర్గంలోకి తీసుకోవడంలో జాప్యం చేశారు. అందుకే రెండోసారి నీటిపారుదల శాఖ కూడా ఇవ్వలేదు. నాపై వారిద్దరూ ఎన్ని కుట్రలు చేసినా భరించాను. కేసీఆర్‌పై ఈ వయసులో సీబీఐ విచారణ ఏంటి? ఆయన ఏనాడూ ఆస్తులు సంపాదించలేదు. నా వివాహం చేసేందుకు సైతం ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి మా నాన్నపై సీబీఐ విచారణ అంటే బాధ కలుగుతోంది. కేసీఆర్‌ను నిజాం.. నిజాం అంటున్నారు. అవును.. ఆనాడు నిజాం కట్టిన ఉస్మాన్‌సాగర్ నీటినే ఇప్పటికీ వినియోగిస్తున్నారు. అలాగే కాళేశ్వరం కూడా చరిత్రలో నిలిచిపోతుంది. కేసీఆర్‌కు తెలంగాణ ధ్యాస తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదు. అటువంటి నేతపై అభాండాలు వేయడం దారుణం. నా వెనుక కాంగ్రెస్ ఉందని.. భాజపా ఉందని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేస్తున్నారు. నాది కేసీఆర్ రక్తం. నేను ఇండిపెండెంట్‌గానే ఉంటాను. కేసీఆర్ వంటి గొప్పనేతపై సీబీఐ విచారణ పరిస్థితి వచ్చాక.. పార్టీ ఉంటే ఎంత? లేకపోతే ఎంత? పెద్దసార్ జోలికి వచ్చాక.. ఎవరినీ వదిలిపెట్టను. నాపై సోషల్ మీడియాలో ట్రోల్ చేసే వారినీ వదిలిపెట్టను. సీబీఐ విచారణలో కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు".

**కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏమీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు.**

## భూకంపాల దేశం..అఫ్గానిస్థాన్



**అఫ్గానిస్థాన్‌లోని దారా మజార్ గ్రామంలో భూకంపంలో గాయపడిన వారికి పంట పొలాల సమీపంలో ప్రాథమిక చికిత్స అందిస్తున్న పౌర రక్షణ సిబ్బంది**

అఫ్గానిస్థాన్‌లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.0. కానీ.. ప్రాణ, ఆస్తి నష్టం భారీగా వాటిల్లింది. ఇంతకంటే ఎక్కువ తీవ్రతతో వచ్చిన భూకంపాల్లో కూడా మరణాలు ఈ స్థాయిలో ఉండవు. మరి ఈ భూకంపంలో ఎందుకంత మంది మృత్యువాతకు గురయ్యారు? దీనికి కారణం.. భూకంప కేంద్రం కేవలం 8 కిలోమీటర్ల లోతులోనే ఉండటం. 0-70 కిలోమీటర్ల లోతులో వచ్చే భూకంపాల్లో తీవ్రత అత్యధికంగా ఉంటుంది. వీటిలో ప్రకంపనలు ఎక్కువ దూరం ప్రయాణించవు. దీంతో అవి తమ శక్తినంతా తక్కువ విస్తీర్ణంలోనే చూపుతాయి. ఆదివారం రాత్రి జరిగిన అఫ్గాన్ భూకంపంలోనూ అదే జరిగింది.

**భూఫలకాల మధ్య సంఘర్షణ**

భౌగోళికంగా ఇండియన్, యురేషియన్ టెక్టానిక్ ప్లేట్ల మధ్య అఫ్గానిస్థాన్ ఉంది. ఈ భూ ఫలకాల మధ్య నిత్యం జరుగుతున్న ఘర్షణలే భూకంపాలకు తావు తీస్తున్నాయి. ప్రపంచంలో అత్యధిక భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో హిందు కుష్ ప్రాంతమొకటి. ఈ పర్వతాలను ఆనుకొనే అఫ్గాన్‌లో కాబుల, హెరాత్, జలాలాబాద్ తదితర నగరాలు ఉన్నాయి.

వేగుచుక్క

# కాళేశ్వరం అవినీతి జరిగిందని తేలింది



హైదరాబాద్: కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆ సమయంలోనే కల్వకుంట్ల కవిత సైతం ఎందుకు మాట్లాడ లేదు..? అంటూ టీ-పీసీసీ చీఫ్ సందేహం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి ఒక అవగాహన కదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీష్‌రావును టార్గెట్ చేశారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని
ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని గతంలో చెప్పిన కవిత.. ఆ దెయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా..? ఇంకా ఎవరెవరు ఉన్నారో స్పష్టం చేయాలంటూ ఆమెను డిమాండ్ చేశారు. కవిత మాటలు నిజమా..? ఆదివారం అసెంబ్లీ మాట్లాడిన హరీశ్ రావు మాటలు నిజమా..? అనేది వారు స్పష్టం చేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ డిమాండ్ చేశారు. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని రుజువైందని ఆయన పేర్కొన్నారు.మొదటి దఫా ప్రభుత్వంలో హరీష్ రావు తప్పు చేస్తే కెసిఆర్ ఎందుకు చర్య తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కసరత్తు



**8న ఎన్‌డిఎ ఎంపిలకు ప్రధాని విందు**

న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి ఎన్నికకు మరికొద్ది రోజులు మాత్రమే ఉండటంతో తమ అభ్యర్థి గెలుపు కోసం బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే తుది వ్యూహానికి కసరత్తు చేస్తోంది. కూటమికి చెందిన 425 మంది ఎంపీలు హాజరై 100 శాతం ఓటింగ్ జరిగేలా చూసేందుకు కసరత్తు చేస్తోంది. ప్రతి రాష్ట్రం నుంచి ఎన్డీయే ఎంపీలు తమ ఓటు-హక్కు వినియోగించుకునేందుకు ఢిల్లీకి తీసుకు వచ్చే బాధ్యతను పలువురు మంత్రులు, ఎంపీలపై ఉంచినట్టు-పార్టీ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా దీనికి ఒకరోజు ముందు సెప్టెంబర్ 8న ఎన్డీయే ఎంపీలందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిన్నర్ ఇవ్వనున్నారు. ఓటింగ్ పక్రియపై అవగాహన కోసం ఎంపీలందరికీ మూడు రోజుల పాటు- వర్క్‌షాప్‌ను ఎన్డీయే కూటమి నిర్వహించనుంది. బ్యాలెట్‌ను కరెక్ట్‌గా మార్క్ చేయడం, ఎన్నికల అధికారికి ఇచ్చే పెన్ను తప్పనిసరిగా ఉపయోగించడం, చెల్లని ఓట్లకు అవకాశం ఇవ్వకుండా ఏవిధంగా బ్యాలెట్‌ను సరిగా ఫోల్డ్ చేయాలనే దానిపైన వర్క్‌షాప్‌లో వివరిస్తారు. సీక్రెట్ బ్యాలెట్ ఎన్నిక కావడంతో విప్ అనేది వర్తించదు. ఆ దృష్ట్యా చెల్లని ఓట్లను, క్రాస్ ఓటింగ్‌ను నిరోధించడంపై ఎన్డీయే ప్రధానంగా దృష్టి సారిస్తోంది. తమకున్న 425 ఎంపీల బలానికి తోడు అదనపు మద్దతు పొందేందుకు కూడా కూటమి నేతలు ప్రయత్నాలు
సాగిస్తున్నారు. అభ్యర్థి గెలుపునకు అవసరమైన మెజారిటీ- మార్క్ 391 ఓట్లు- కాగా, ఎన్డీయేకు 425 ఓట్ల బలం ఉంది. 11 మంది ఎంపీలున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఎన్డీయేకు మద్దతు ప్రకటించింది. కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ బరిలో ఉండగా, ఆయనపై పోటీ-కి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని విపక్ష .

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్



హైదరాబాద్: మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్ గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎ÷-లాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను
తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు- ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు. రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ- పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు- తెలిపారు.

# తక్షణ సాయం రూ.10 కోట్లు



వారీగా నీటి వినియోగదారుల సంఘాలుండేవి. వాటికి సంబంధించిన నిబంధనలు పరిశీలించాలి. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలి. దానిపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం" అని సీఎం పేర్కొన్నారు.

**ప్రాథమిక అంచనా ప్రకారం 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలపగా... వెంటనే నివేదిక ఇవ్వాలన్నారు.**

నీట మునిగిన సబ్‌స్టేషన్ల స్థానంలో నూతన కేంద్రాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిత్తల్‌ను ఆదేశించారు.

చెంగిచెర్ల, జియాగూడ, అంబర్‌పేటలలోని జంతు వధశాలల్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలని, మాంసం విక్రేతలు నిబంధనలు పాటించేలా అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని స్పష్టంచేశారు.

పురపాలక, పంచాయతీరాజ్, జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధి దీపాల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్షించి పరిష్కారాలతో రావాలని సీఎస్ రామకృష్ణారావుకు సూచించారు.

కొత్త వైద్య, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రుల భవనాల పనుల్లో వేగం పెంచాలని, వాటి ప్రారంభానికి తేదీలు నిర్ణయించాలని ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినాకు ఆదేశాలిచ్చారు.

**ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందికి మెరుగైన శిక్షణ**

ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ఇటీవలి వరదల సమయంలో 42 ఆపరేషన్లలో 217 మందిని రక్షించడంపై సీఎం సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డీజీ నాగిరెడ్డికి సూచించారు. సమీక్షలో మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ: స్థానికత అంశంపై సుప్రీంకోర్ట్ సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదివితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటు-ందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టంచేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్రప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడించింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు- ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

# విజినరీ లీడర్ చంద్రబాబు నాయుడు



అమరావతి: పాలనాదక్షత, ముందుచూపు చంద్రబాబు ప్రత్యేకతలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఆయనకు విజన్ ఉందని, అందుకు అనుగుణంగా పనిచేస్తారని అన్నారు. భవిష్యత్తును ఊహించి ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దార్శనికుడు ఏపీ సీఎం చంద్రబాబు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చంద్రబాబుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పాలనాదక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయ మన్నారు. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్లుగా స్వీకరించి ముందడుగు వేశారన్నారు.

హైదరాబాద్‌ను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. ఆయన ఐటీ-కి పెద్దపీట వేయడంతోనే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ- ఉద్యోగులు వచ్చారు. రైతు బజార్ల ఏర్పాటు-, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్, మీసేవా కేంద్రాలు ఏర్పాటు-వంటి నూతన ఆవిష్కరణలు ఆయన ముందుచూపును తెలియచేస్తాయి. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. రాజధాని లేని రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా సాగారు. 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్లు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి సీఎంగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులు, వివిధ ప్రాజెక్టులకు నిధులు సాధించడం చంద్రబాబు నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలన వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన చంద్రబాబు నిర్దేశకత్వరలో మేం
ఏపీ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని పవన్ తెలిపారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**



పాట్నా:ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' పక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ పక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు- దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు- హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు. నేడు ఆయన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీకి దొంగతనం చేసే అలవాటు ఉంది. ఆయన ఓట్లను, డబ్బును దొంగిలిస్తారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు.



# వరుసగా 3 రోజులు సెలవులు..

తెలంగాణ: తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్, కాలేజీ విద్యార్థులకు ఇది నిజంగా తీపి కబురే. ఎందుకంటే ఈ వారంలో వరుసగా మూడ్రోజులు సెలవులు రానున్నాయి. సెప్టెంబర్ 5 శుక్రవారం మిలాద్-ఉన్-నబీ మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. సెప్టెంబర్ 6న శనివారం హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనాల సందర్భంగా సెలవు ప్రకటించారు. సెప్టెంబర్ 7న ఆదివారం వస్తోంది. దీంతో వరుసగా మూడ్రోజులు సెలవులు వచ్చినట్లు అయింది.

విద్యార్థులకే కాకుండా ప్రభుత్వ, ఐటీ ఉద్యోగులకు కూడా లాంగ్ వీకెండ్ వచ్చినట్లయింది. ఈ మూడు రోజులు వరుసగా సెలవులు రావడం వల్ల చాలామంది కుటుంబాలు పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని ప్రణాళికలు వేసుకుంటున్నాయి. నగర జీవితానికి దూరంగా, ప్రకృతికి దగ్గరగా గడపాలని చాలామంది కోరుకుంటారు. ఈ సమయంలో ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టడం, వాతావరణం ఆహ్లాదకరంగా ఉండటం వల్ల హాలిడే ట్రిప్‌లకు ఇది సరైన సమయం. ఈ సెలవులను సద్వినియోగం చేసుకొని, కుటుంబంతో లేదా స్నేహితులతో సరదాగా గడపాలని చాలామంది ప్లాన్ చేసుకుంటున్నారు. అలా హాలిడే ప్లానింగ్ చేసుకునే వారికి కొన్ని సూచనలు.

తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు: వరంగల్ కోట, రామప్ప దేవాలయం, నాగర్‌సాగర్, పాలంపేట, భద్రాచలం, వంటి ప్రదేశాలకు వెళ్లవచ్చు. వీటికి రోడ్డు మార్గం కూడా చాలా బాగుంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాలు: విశాఖపట్నం, తిరుమల, శ్రీశైలం, అరకు లోయ వంటి ప్రదేశాలు మంచి ఎంపికలు. అక్కడ వసతి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంటాయి.

ముందస్తు ప్రణాళిక: ఈ సెలవు దినాలు ఎక్కువ మందికి అనుకూలంగా ఉండటం వల్ల పర్యాటక ప్రదేశాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ప్రయాణానికి ముందుగానే టికెట్లు, వసతి బుక్ చేసుకోవడం మంచిది.

ఖైరతాబాద్ మహా గణపతి.. రికార్డు స్థాయిలో భక్తుల రద్దీ

ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకోవడానికి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. రోజురోజుకు రద్దీ పెరుగుతుండటంతో క్యూలైన్లు కిక్కిరిసిపోతున్నాయి. ఆదివారం ఒక్కరోజులోనే 5 లక్షల మందికి పైగా భక్తులు వినాయకుడిని దర్శించుకున్నట్లు ఉత్సవ కమిటీ అంచనా వేసింది. రద్దీ కారణంగా భక్తులకు 4 గంటల సమయం పడుతోంది. ఖైరతాబాద్, లకిడీకపూల్, ట్యాంక్ బండ్, ఐమాక్స్, సెక్రటేరియట్ మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ మహా గణపతి నిమజ్జనం తేదీపై స్పష్టత ఇచ్చింది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 7న నిమజ్జనం జరగాల్సి ఉంది. అయితే అదే రోజు చంద్రగ్రహణం ఉండటంతో నిమజ్జనం ఒక రోజు ముందుగా చేపట్టాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 6 శనివారం నాడు మహా గణపతి శోభాయాత్ర నిర్వహించి, నిమజ్జనం పూర్తి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. దీంతో అదే రోజు సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది.

# వేములవాడ, బాసర, భద్రాచలం ఆలయాలకు మహర్దశ..



తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన మహాలక్ష్మి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కారణంగా రాష్ట్రంలోని దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతమున్న సౌకర్యాలు సరిపోకపోవడంతో ఈ మాస్టర్‌ప్లాన్ అవసరం అని ప్రభుత్వం భావించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్‌రావు ఈ అభివృద్ధి ప్రణాళికలను తయారు చేస్తున్నారు. ఈ ప్రణాళికల్లో భాగంగా రహదారుల విస్తరణ, పార్కులు, ట్రాఫిక్ నిర్వహణ, అన్నదాన కేంద్రాలు, అగ్నిమాపక సేవలు, క్యూలైన్ కాంప్లెక్స్‌లు, బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాల కోసం వసతులు కల్పించనున్నారు. బాసర జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని నాలుగు దశల్లో రూ. 189.10 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించి, ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపించారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానాన్ని నాలుగు దశల్లో రూ. 696.25 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని మూడు విడతల్లో రూ. 350 కోట్లతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయింది, కలెక్టర్ నుంచి తుది ప్రతిపాదనలు అందాల్సి ఉంది. ఇవే కాకుండా, రాష్ట్రంలోని ఇతర దేవాలయాలకు కూడా మాస్టర్‌ప్లాన్‌లు సిద్ధమవుతున్నాయి. విద్యార్థులు సెప్టెంబర్ 5 నుండి 7 వరకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. మిలాద్-ఉన్-నబీ, వినాయక నిమజ్జనం, ఆదివారం కావడంతో వరుస సెలవులు వచ్చాయి. ఖైరతాబాద్ గణేష్ నిమజ్జనం సెప్టెంబర్ 6న జరుగుతుంది. దీంతో ఆ రోజున హైదరాబాద్ నగరంలో సెలవు దినం కానుంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చడంలో దోహదం చేస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల పురోగతిపై మరిన్ని వివరాలు త్వరలో వెలువడే ఛాన్స్ ఉంది.

# స్థానికతపై సుప్రీంకోర్టు కీలక తీర్పు..

తెలంగాణ: విద్యా, ఉద్యోగాలలో లోకల్ అభ్యర్థిగా పరిగణించబడటానికి, ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు రాష్ట్రంలోని ఏదైనా జిల్లాలో వరుసగా నాలుగేళ్లు చదివి ఉండాలి. అలా చదివిన విద్యార్థులను మాత్రమే లోకల్ కేటగిరీ కింద లెక్కిస్తారు. లేకపోతే వారిని నాన్-లోకల్ అభ్యర్థులుగా పరిగణిస్తారు. నాన్-లోకల్ విద్యార్థులు కేవలం ఓపెన్ కేటగిరీలో కేటాయించిన పోస్టులకు మాత్రమే అర్హత పొందుతారు. ఇక వైద్య విద్యలో స్థానికతను నిర్ధారించే విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ప్రకారం.. రాష్ట్రంలోని మెడికల్ కోర్సుల్లో సీట్లు పొందాలంటే విద్యార్థి తప్పనిసరిగా స్థానికత నిబంధనలను పాటించాలి.

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రిజర్వేషన్ విధానం అమల్లో ఉంది. ఇది స్థానిక, స్థానికేతర విద్యార్థుల మధ్య సమాన అవకాశాలను కల్పించడానికి రూపొందించబడింది. ముఖ్యంగా వైద్య విద్య చదవాలనుకునే వారికి సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణించబడతారని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రకారం నాలుగేళ్ల



విద్యను రాష్ట్రంలోనే అభ్యసించాలి. ఇది వరకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను చీఫ్ జస్టిస్ బీఆర్ గవాన్ నేతృత్వంలోని ధర్మాసనం పక్కన పెడుతూ ఈ సంచలన తీర్పును వెలువరించింది.

తెలంగాణలో వైద్య విద్యలో స్థానికతకు ప్రాధాన్యం ఇవ్వాలన్న అంశంపై సుదీర్ఘకాలంగా చర్చ సాగింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 33 ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని ఈ తీర్పులో వెల్లడించింది. దీని వ్ ఎంసీహెచ్, ఎంఎస్, ఎంబీబీఎస్, పీజీ కోర్సుల్లో స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యం లభిస్తుంది.

కనీసం నాలుగేళ్లపాటు ఆ రాష్ట్రంలో చదివినవారే స్థానికులుగా అర్హత సాధిస్తారని కోర్టు స్పష్టం చేసింది. దీంతో తెలంగాణలో చదివిన విద్యార్థులకే మెడికల్ కాలేజీల్లో సీట్లు పొందడంలో అధిక అవకాశం ఉంటుంది. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు మాత్రం కేవలం ఆల్ ఇండియా కోటా కింద లభించే 15 శాతం సీట్లకే అర్హులు అవుతారు. మిగిలిన 85 శాతం సీట్లు పూర్తిగా స్థానిక విద్యార్థులకే కేటాయించబడతాయి. న్యాయమూర్తుల అభిప్రాయం ప్రకారం వైద్య విద్య ఒక రాష్ట్ర ప్రజల అవసరాలకు అనుసంధానమై ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యుల కొరతను పూరించాలంటే.. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. ఈ తీర్పుతో తెలంగాణలో చదువుకున్న వారికి మెరుగైన అవకాశాలు లభించగా.. ఇతర రాష్ట్రాల విద్యార్థులకైతే ప్రవేశ అవకాశాలు తగ్గిపోతాయి. ప్రస్తుతం తెలంగాణలోని విద్య, ఉద్యోగాల్లో 95 శాతం సీట్లు స్థానిక అభ్యర్థులకు కేటాయిస్తారు. మిగిలిన 5 శాతం సీట్లు స్థానికేతర విద్యార్థులకు లభిస్తాయి. వీటిలో కూడా స్థానికులు పోటీపడే అవకాశం ఉంటుంది. అయితే.. ఒకటవ తరగతి నుంచి 7వ తరగతి వరకు వరుసగా నాలుగు సంవత్సరాలు ఏదైనా జిల్లాలో చదివితేనే 'లోకల్ క్యాండిడేట్' హోదా వస్తుంది. ఈ నిబంధన ప్రకారం ఎంపికలు జరుగుతాయి. వైద్య విద్యలో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు తెలంగాణలో చదివిన వారు మాత్రమే స్థానికులుగా పరిగణించనున్నారు.

# ప్రపంచం అబ్బురపడేలా బతుకమ్మ సంబరాలు.

**గిన్నిస్ బుక్ రికార్డు లక్ష్యంగా కార్యక్రమాలు.**

**ఈ నెల 21 నుంచి 30 వరకు ఉత్సవాలు.**

**మంత్రులు సీతక్క, జూపల్లి, సురేఖ వెల్లడి.**

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**



ప్రపంచం అబ్బురపడేలా బతుకమ్మ పండుగను నిర్వహించి, అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని, గిన్నిస్ బుక్ లో రికార్డు సాధించడమే లక్ష్యంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, పంచా యతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన వాల్ పోస్టర్లు, టీ షర్ట్ ను విష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నెల 21న నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. విదేశాల నుంచి పర్యాటకులను రప్పించేందుకు టూరిజం పాలసీని రూపొందిస్తామన్నారు. వరంగల్ వేయి స్తంభాల గుడి వద్ద ఈ నెల 21న బతుకమ్మ ఉత్సవాల ప్రారంభం ఉంటుందని, 28వ తేదీన ఎల్బీ స్టేడియంలో గిన్నిస్ రికార్డు సాధించే స్థాయిలో ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. 29న పీపుల్స్ ప్లాజా వద్ద, సెప్టెంబర్ 30న గ్రాండ్ ఈవెంట్ ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా బైక్, సైకిల్, కార్ రైడ్ లు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టులో వెల్ కమ్ డాన్స్ లు పది రోజుల పాటు జరగనున్నాయని అన్నారు. ఎయిరిండియా, ఇండిగో విమానాలతో పాటు ఎఫ్ఎం రేడియోలోనూ ప్రచారం చేస్తామని చెప్పారు. బతుకమ్మ పండుగ తెలంగాణ కంటే విదేశాల్లో ఎక్కువగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వంద రూపాల చీర ఇచ్చి సంవత్సరమంతా చెప్పుకున్నదని విమర్శించారు. తాము మహిళలకు అనేక రకాల పథకాలు ఇస్తున్నామని అన్నారు. తెలంగాణకు బిఆర్ఎస్ కు సంబంధం లేదని, బిఆర్ఎస్ గా పార్టీ పేరు మార్చుకున్నప్పుడే తెలంగాణతో వాళ్లకు సంబంధం తెగిపోయిందిదని మంత్రి సీతక్క అన్నారు.

## టీయూ వీసీని కలిసిన కళాశాల అసోసియేషన్ సభ్యులు.



**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి:**

తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావుని సోమవారం ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ నూతన కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరిని, అకాడమిక్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ సంపత్ ను మర్యాదపూర్వకంగా నూతన కార్యవర్గం సభ్యులు కలిశారు. యూనివర్సిటీ అభివృద్ధి మరియు విద్యార్థుల క్షేమం కొరకు నిరంతరం పని చెయ్యాలని వైస్ ఛాన్సలర్ నూతన కార్యవర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్, కోశాధికారి శ్రీనివాస రాజు, ఉపాధ్యక్షుడు హకీం, అసోసియేట్ ప్రెసిడెంట్ సంజీవ్ సీతారాం, నవీన్ యాదవ్, హరి ప్రసాద్, మారయ్య గౌడ్, నిశిత రాజు, సూర్యప్రకాశ్, శ్రీనివాస్, సుజన్, గిరి, విజయ్, దత్తు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

జక్రాన్పల్లి మండలం, సికింద్రాపూర్ గ్రామ పరిధిలోని 44వ నంబరు జాతీయ రహదారి పై సోమవారం రోడ్డు ప్రమాదానికి గురై చిరుత మృతి చెందింది. జాతీయ రహదారి పై సాయంత్రం తర్వాత గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టినట్టు తెలుస్తోంది. రోడ్డు ప్రమాదంలో చిరుత మృతి చెందిన ప్రాంతాన్ని జక్రాన్పల్లి ఎస్సై మాలిక్ రహమాన్ సందర్శించారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.



## ఆ ఏరియాలో 120 ఫీట్లకు రోడ్డు విస్తరణ

హైదరాబాద్: ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు జీహెచ్ఎంసీ కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లతో పాటు రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్-12ను విస్తరించనున్నారు. విరించి హాస్పిటల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు 6.5 కిలోమీటర్ల రోడ్డును రూ. 150 కోట్లతో విస్తరించనున్నారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తారు.



హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి జీహెచ్ఎంసీ కీలకమైన ప్రాజెక్టును చేపట్టింది. కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు ఫ్లైఓవర్లు, ఆరు అండర్‌పాస్‌ల నిర్మాణంతో పాటు రోడ్డు విస్తరణ పనులు జరగనున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా ముందుగా.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్-12లోని విరించి హాస్పిటల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు 6.5 కిలోమీటర్ల రోడ్డును విస్తరించే పనులను వేగవంతం చేసింది. ప్రస్తుతం 60-70 అడుగుల వెడల్పు ఉన్న ఈ రోడ్డును 100-120 అడుగులకు విస్తరించడానికి జీహెచ్ఎంసీ రూ. 150 కోట్లతో టెండర్లను ఆహ్వానించింది.

విరించి హాస్పిటల్ నుంచి అగ్రసేన్ మహారాజ్, నటుడు బాలకృష్ణ నివాసం మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు రోడ్డును విస్తరించనున్నారు. ఈ మార్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఈ రోడ్డు విస్తరణతో పాటు పార్కు చుట్టూ అండర్ పాసుల నిర్మాణం కోసం మొత్తం 299 ఆస్తులను సేకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమై ఆస్తులకు సంబంధించిన మార్కింగ్ పూర్తయింది. జీహెచ్ఎంసీ టెండర్లు ఆహ్వానించడంతో పాటు, భూసేకరణ పనులను కూడా వేగవంతం చేస్తోంది. టెండర్లలో బిడ్లు దాఖలు చేయడానికి నేటి నుంచి ఈ నెల 16 వరకు గడువు ఉంది. ఆ తర్వాత పనులు ప్రారంభమవుతాయి.

హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటి. దీంతోపాటే వాహనాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ఇది ప్రధానంగా ట్రాఫిక్ సమస్యలకు దారితీస్తోంది. సిగ్నల్స్ వద్ద సమయం వృథా కావటం, ప్రధాన రహదారులపై తరచుగా ట్రాఫిక్ జామ్‌లు నగర ప్రజలకు పెద్ద సవాలుగా మారాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎస్సార్‌డీపీ (స్ట్రాటెజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్) వంటి అనేక ప్రాజెక్టులను చేపట్టింది. ఎస్సార్‌డీపీ కింద ఇప్పటికే నగరంలోని వివిధ ప్రాంతాల్లో అనేక ఫ్లైఓవర్లు,

అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించారు. ఈ ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించాయి. కొత్తగా చేపడుతున్న విరించి హాస్పిటల్-జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ రోడ్డు విస్తరణ పనులు కూడా ఈ మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళికలో భాగమే. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయని, ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రెండ్రోజుల పాటు ఈ ఏరియాల్లో నీళ్లు బంద్

హైదరాబాద్: హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఫేజ్-3 పైప్‌లైన్‌లో లీకేజీ కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. లీకేజీలను సరిచేయడానికి రాజేంద్రనగర్ వద్ద భారీ మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు. ఈ పనులు ఇవాళ ఉదయం 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 7 గంటల వరకు, మొత్తం 20 గంటల పాటు కొనసాగుతాయి. ఈ మరమ్మత్తు పనుల వల్ల పలు ప్రాంతాల్లోని రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరా నిలిచిపోతుందని మెట్రో వాటర్ బోర్డు ప్రకటించింది. రెండు రోజులపాటు షేక్పేట,



జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కావూరి హిల్స్, ఫిల్మ్‌నగర్, ప్రశాసన్నగర్, తట్టిఖానా పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోతుందని మెట్రోవాటర్ బోర్డు తెలిపింది. ఈ మరమ్మత్తు పనుల్లో భాగంగా రాజేంద్రనగర్ వద్ద 1400 ఎంఎం డయా పైప్‌లైన్‌లోని భారీ లీకేజీని సరిచేస్తారు. అంతేకాకుండా అత్తాపూర్ మూసీ వంతెన వద్ద 300 ఎంఎం స్కవర్ వాల్వ్ ఎక్స్‌టెన్షన్ పైప్‌లో ఉన్న లీకేజీని కూడా రిపేర్ చేస్తారు. అలాగే మైలార్‌దేవ్‌పల్లి ఫేజ్-3 పంప్ హౌస్‌లో పనిచేయని వాల్వ్‌లను కూడా మార్చనున్నారు. ఈ పనులను సకాలంలో పూర్తి చేయడానికి మెట్రో వాటర్ బోర్డు అదనపు సిబ్బందిని నియమించింది. హైదరాబాద్‌కు నీటి సరఫరా చేసే ప్రధాన ప్రాజెక్టులలో కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఒకటి. కృష్ణానది జలాలను పంపింగ్ స్టేషన్ల ద్వారా నగరానికి సరఫరా చేస్తారు. ఈ పైప్‌లైన్‌లు చాలా పెద్దవిగా, అధిక ఒత్తిడిని తట్టుకునేలా నిర్మించబడ్డాయి. అయినప్పటికీ, పాత పైప్‌లైన్‌ల కారణంగా లేదా నిర్మాణ లోపాల వల్ల అప్పుడప్పుడు లీకేజీలు ఉంటున్నాయి. ఈ లీకేజీల వల్ల లక్షల లీటర్ల నీరు వృథా అవుతుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి మెట్రో వాటర్ బోర్డు తరచుగా మరమ్మత్తు, నిర్వహణ పనులను చేపడుతుంది. అందులో భాగంగానే తాజాగా తాత్కాలికంగా నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ రెండు రోజులు ప్రజలు తమ అవసరాల కోసం నీటిని నిల్వ ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

# ఉత్సవమే కాదు "బహుజన బతుకమ్మ" ఒక ఉద్యమం.

**ప్రకృతి రక్షణే - ప్రజల రక్షణగా చాటుతూ పోరాడాలి.**

**అరుణోదయ విమలక్క పిలుపు.**

**సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 3 వరకు జరిగే 'బహుజన బతుకమ్మ' పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ.**

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**



ఉత్సవమే కాదు "బహుజన బతుకమ్మ" ఒక ఉద్యమం అని, ప్రకృతి రక్షణే - ప్రజల రక్షణగా చాటుతూ పోరాటం చేయాలని అరుణోదయ విమలక్క పిలుపునిచ్చారు. "బహుజన బతుకమ్మ ఒక ఉత్సవమే కాదు– ఉద్యమమంటూ " చాటుతూ సోమవారం తెలంగాణ అమరుల స్మృతి కేంద్రం గన్ పార్క్ వద్ద పోస్టర్లు, కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విమలక్కతో పాటు ప్రొఫెసర్ లక్ష్మి, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ఎనిశెట్టి శంకర్, ఆచార్య కట్టా భగవంత రెడ్డి, టిపిటిఎఫ్ నాయకులు ప్రకాష్ రావు,రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, నాయకుల వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్ టియు అధ్యక్షులు మల్లేశం, నాయకులు యాకయ్య, అరుణోదయ ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, కార్యదర్శి రాకేష్, పిడిఎస్ యు (విజృంభణ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరు విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరుణోదయ విమలక్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమ పతాకగా అంది వచ్చిన బహుజన బతుకమ్మ 2010లో ప్రారంభమై 15 ఏళ్లుగా నిరాఘాటంగా సాగుతూ పలు ప్రజా సమస్యలు లేవనెత్తుతుందన్నారు. 2025 బహుజన బతుకమ్మ కార్యక్రమంలో "ప్రకృతి రక్షణే –ప్రజల రక్షణంటూ" చాటి చెబుతూ ఈ నెల20న ఉస్మానియాలో ప్రారంభమై, అక్టోబర్ 3 2025న నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో జరిగే కార్యక్రమంతో ముగుస్తుందన్నారు. దాదాపు 12 కేంద్రాల్లో జరిగే ఈ కార్యక్రమంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, ప్రజా సంఘాలు ఈ అవగాహనతో ముందుకు వచ్చి బహుజన బతుకమ్మ కార్యక్రమాలు జరుపుకోవాలని పిలుపునిస్తున్నాం అని అన్నారు.




**అడవుల విధ్వంసంతో నాగరికత విధ్వంసం.**

అడవుల విధ్వంసంతో నాగరికత విధ్వంసం జరగడమే కాకుండా, కరువులు, వరదలు ముంచెత్తడం, కోతుల బెడద లాంటి అంశాలన్నీ జనజీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయనీ విమలక్క పేర్కొన్నారు. ఇక వనరుల విధ్వంసానికి పాల్పడుతున్న కార్పోరేట్లతో, మాఫియాలతో వ్యవసాయం దెబ్బతింటున్నదనీ అన్నారు. ఈ విధ్వంస నమూనా పంట భూములను రియల్ ఎస్టేట్ ప్లాట్లు గా దిగజారుస్తుండడం పెరుగుతున్నదనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఒకనాడు పరిగలేరుకుని బతికిన కూలీలు ఉంటే నేడు 10 ఎకరాల ఆసామి ఆత్మహత్యల పాలవడం వ్యవసాయ సంక్షోభానికి చిహ్నంగా మారిందన్నారు. ఈ పరిస్థితి మారాలని పోరాడుతున్న వారిని పిట్టల్లా కాల్చి చంపడం పెరిగిందనీ, దీంతో రోజుకో మృతదేహాన్ని చూసి తెలంగాణ పల్లెలు ఘొల్లుమంటున్నాయన్నారు.

**మద్యపానం, గంజాయి, డ్రగ్స్ ను తరిమికొట్టాలి.**

మరొకవైపు పతనమవుతున్న సాంస్కృతిక విలువలతో మద్యపానం, గంజాయి, డ్రగ్స్ లాంటివి పల్లెలను ముంచెత్తుతున్నాయనీ, నేరాలు ప్రత్యేకించి బాలికలపై ఆగాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. ఈ దుర్మార్గాలను విద్యార్థులు, యువత, ప్రజలందరూ పోరాటాలతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అందుకోసం ప్రకృతి రక్షణ, అడవుల రక్షణ, స్త్రీల రక్షణ శాంతి స్వావలంబన వ్యవసాయాన్ని చాటుతూ "బహుజన బతుకమ్మ" జరుపుకోవాలని తెలంగాణ ప్రజలను కోరారు. ప్రజల స్వచ్ఛందంగా పాల్గొనాలని, ఈ కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కాగా ఈ నెల14 న బహుజన బతుకమ్మ పాట విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దిలీప్, పి ఓ డబ్ల్యు (స్త్రీ–విముక్తి) గంగారత్నం,
సౌజన్య, సంతోష, అరుణోదయ కళాకారులు అరుంధతి, కరుణ, రాజేశ్వరి, అశ్విని, హారిక తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ విద్రోహ దినం పాటిస్తూ ధర్నా.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్ విద్రోహ దినాన్ని పాటిస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యేలకు, ఎంపీలకు రెండు, రెండు పెన్షన్లు ఇచ్చే కేంద్ర ప్రభుత్వం, 40 సంవత్సరాలు ప్రజల కోసం పనిచేసిన వారికి మాత్రం పెన్షన్ లేదనటం దారుణమని యూనియన్ ప్రతినిధులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, జిల్లా నాయకులు సిర్ప హనుమాన్లు, రాధా కిషన్. సాంబశివరావు. బాల దుర్గయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఆద్వర్యంలో పోషకాహార దినోత్సవం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో సోమవారం నగరంలోని కంటేశ్వర్ లో గల గుర్బాబాది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పోషకాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, ఎనర్జీ డ్రింక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్కిటెక్ట్, లయన్స్ క్లబ్ డైరెక్టర్ కె. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా బడికి రావాలని అన్నారు. ఆరోగ్యం కోసం పోషకాహారం తీసుకోవాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని,పేద విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి, పూర్వాధ్యక్షులు చింతల గంగాదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నస్వామి, ఉపాధ్యాయురాలు శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రతీక "ఖైరతాబాద్ గణేష్".

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.**

**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్:**



ఖైరతాబాద్ వినాయకుని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, సహచర ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, పల్వాయి హరీష్, రామారావు పాటిల్ తో కలిసి సోమవారం దర్శించుకోని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు, తెలంగాణ హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్న ఖైరతాబాద్ గణేష్ ని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంలో అత్యంత ఎత్తయిన ఉత్సవ విగ్రహంగా పేరు పొందిన ఖైరతాబాద్ గణేష్ కు, లడ్డుకు ఒక ప్రతేక స్థానం ఉందని అన్నారు. ఆ గణేశుని ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు. ఖైరతాబాద్ గణేష్ దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్ ను సహచర ఎమ్మెల్యేలను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# పాల్వంచ బ్రిడ్జి మరమ్మతులు త్వరగా చేయాలి.





**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 1:**

గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వలన కామారెడ్డి నుంచి సిరిసిల్ల వెళ్లే బ్రిడ్జి పై నుంచి అధిక వరద వెళ్ళి బ్రిడ్జి చెడిపోయి రాకపోకలు ఆగిపోయినందున ఈ బ్రిడ్జిని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలిక రోడ్డు నుండి రాకపోకలు ప్రారంభించేలా త్వరగా మరమ్మతులు పనులు పూర్తి చేయాలనీ, తదుపరి రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో అధిక వర్ష సూచన ఉన్నది కావున ఇట్టి రోడ్డుకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ ను ఆదేశించారు. తదుపరి పల్వంచ గ్రామంలో సానిటేషన్ ను పరిశీలించి ఎక్కడ అపరిశుభ్ర పరిస్థితులు లేకుండా పగడ్బాందిగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను ఆదేశించారు. పల్వంచ గ్రామంలో అధిక వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించారు. వాటికి సంబంధించిన ఆర్థిక సహాయం మంజూరుకు సంబంధించి బిల్లులు త్వరగా పంపాలని తహసీల్దార్ ని ఆదేశించారు. జిల్లాలో రేపటి నుంచి అధిక వర్షం పడే అవకాశం ఉన్నందున సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చూడాలనీ తాసిల్దార్ గారిని ఆదేశించినారు. ఏదైనా అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని ప్రజలకు సూచించినారు. అలాగే అంగన్వాడీ కేంద్రంను సందర్శించి వంట గదిని పరిశీలించి పిల్లలకు పరిశుభ్రంగా వండి వేడి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ చిన్నారులను ఎత్తుకొని ముద్దుచేశారు.



# స్కూలు స్థలం కబ్జాను కాపాడండి.

**జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్లకు ఫిర్యాదు.**

**వేగుచుక్క న్యూస్ , నిజామాబాద్:**



కాలూరు జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ స్థలం కబ్జాను నివారించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలూరు జెడ్ పి హెచ్ ఎస్ స్థలాన్ని కబ్జాల నుండి కాపాడాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ కు ఫిర్యాదు చేశామన్నారు. ముస్కె సంతోష్ అనే వ్యక్తి జెడ్పిహెచ్ఎస్ కాలూర్ స్కూలు స్థలాన్ని కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నాడన్నారు. గతంలోనూ కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అడ్డుకొని, సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన స్కూలు స్థలాన్ని కాపాడారన్నారు. ప్రస్తుతం మళ్ళీ స్కూలు స్థలం కబ్జాలకు గురవుతుందన్నారు. గ్రామస్తులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు కబ్జాదారుడికే వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. స్కూలు స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని వెంటనే కూల్చివేయాలని, పాఠశాల స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. పిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకులు ఎగ్గడి నారాయణ, మాధస్తు ప్రవీణ్, కోర్వ దశరథ్, సిర్పం నారాయణ, పడిగల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకరానికి రూ" 50 వేలు తక్షణ సహాయం అందించాలి.

**నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ డిమాండ్.**

**వరద బాధిత గ్రామాల్లో పర్యటన.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**









వరదలతో జిల్లా వ్యాప్తంగా తీవ్రంగా పంట, ఆస్తి నష్టం జరిగిందనీ, రాష్ట్ర ప్రభుత్వం ఏకరానికి రూ" 50 వేలు తక్షణ సహాయం అందించాలనీ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు. ధర్పల్లి, భీంగల్ తదితర మండల పరిధిలోని వరద బాధిత గ్రామాల్లో ఎంపీ పర్యటించారు. బాధితులను పరామర్శించి, అధైర్య పడొద్దనీ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ, సహాయక చర్యల్లో అధికార యంత్రాంగాని కి చిత్తశుద్ధి లేదన్నారు. నష్టాన్ని తక్కువ చేసి నివేదికలు తయారు చేస్తున్నారనీ పేర్కొన్నారు. ఆస్తి నష్టాన్ని ఇంకా అంచనా వేయక పోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందనీ, ఇప్పటి వరకు నష్టాన్ని అంచనా వేయకుండా సహాయం ఎలా చేస్తారనీ ప్రశ్నించారు. పొలాల్లో ఇసుక మేటలు ప్రభుత్వమే తొలగించాలనీ అన్నారు. వరద నష్టం పై సీఎం రేవంత్ రెడ్డినీ కలుస్తానని, రాష్ట్ర ప్రభుత్వం నివేదిక లు ఇస్తే కేంద్రం ద్వారా సహాయం అందిస్తాం అని అన్నారు.

**కరప్షన్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు.**

కరప్షన్ కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ బాధ్యతను సిబిఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నాం ??? అన్నారు. డిజైన్ లు లోకేషన్లు మార్చేశారని, అవినీతికి పాల్పడిన ఎవరిని వదిలిపెట్టొద్దని నేను మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నది కుడా సీబీఐ విచారణే అని అన్నారు. విచారణ జరిపి బాధ్యులైన అధికారులు, కాంట్రాక్టర్లపై కూడా చర్యలు తీసుకోవాలనీ అన్నారు.

# ప్రజలను రక్షించిన నిజమైన యోధులు.

**- సన్మానించి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర.**






**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, సెప్టెంబర్ 1:**

భారీ వరదల నుండి ప్రజలను కాపాడటంలో నిరంతరం కృషి చేసిన ప్రతి ఒక్కరూ నిజమైన యోధులు అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. అందరి సహకారం, అధికారుల సమన్వయంతో ప్రజలను ప్రమాదం నుండి రక్షించగలిగాం అని పేర్కొన్నారు. వరద బాధితుల రక్షించడంలో పాలుపంచుకున్న పోలీసులు సిబ్బంది, జేసీబీ డ్రైవర్లు, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బందినీ ఎస్పీ ఘనంగా సన్మానించి, మెమెంటోలు అందించారు.